# దావీదు
# దైవిక హృదయంలోనికి క్షణ దర్శనం

కీర్తి, సంపద అనేవి మనిషి కోరుకునే ముఖ్యమైన రెండు అంశాలు. చరిత్ర పుటల్లో అనేక జీవితాలు క్షణికమైన గుర్తింపుకోసం వ్యర్థమైన ప్రయాసను చేసాయి.

మహా అలెగ్జాండర్ డయోజెన్స్ ఇచ్చిన జవాబులకు మెచ్చి, అతడు ఏమి కోరుకున్నా, అతనికి అనుగ్రహింపబడుతుందని ఉత్తరువు నిచ్చాడు. ఆ తాత్వికుడు (ఫిలాసఫర్) అమరత్వంలోని అత్యల్ప భాగాన్ని తనకిమ్మని కోరాడట. "అది నా బహుమానం కాదు" అని అలెగ్జాండర్ చెప్పాడట. "ఒక్క క్షణమైనా తాను అనుభవించగలనన్న నమ్మకం లేనప్పుడు, లోకాన్ని జయించడానికి అలెగ్జాండర్ ఎందుకు అంత శ్రమ తీసికోవలసి వచ్చింది?" ఆ మహా అలెగ్జాండరు మానవ జ్ఞాపకాలలో శాశ్వతంగా మిగిలిపోవాలని కోరుకున్నాడు; వీడని కీర్తిని అనుభవించాలని అతడు వాంఛించాడు. నేడును అనేకులు అదే కోర్కెను కలిగి ఉంటారు.

నిత్య కీర్తిని అనుభవించేవారిలో యెష్షయి కుమారుడైన దావీదు ఒకడు. లోకం మెచ్చుకునే అనేక లక్షణాలవల్ల అతని కీర్తి సులభంగా నిలిచియుండేదే (16:18). అయినా దావీదుకు ఒక్క లక్షణం అటు కీర్తిని యిటు భాగ్యాన్ని గ్యారంటీ యిచ్చింది. దావీదు నిత్య కీర్తిని పంచుకొంటున్నాడు ఎందుకంటె అతనికి దైవికమైన లేక దైవభక్తిగల హృదయం ఉంది! 1 సమూయేలు 13:14లో "తన చిత్తానుసారమైన మనస్సుగలవాడు" అని దావీదు చెప్పబడ్డాడు.

దావీదు హృదయంలోగల భక్తిని, బాలుడైన గొర్రెల కాపరిని ప్రత్యేకంగా ఏరుకొన్న సహవాసంలో ఉంచిన సంగతిని గూర్చి ఆలోచించు. 13:14లోని మాటలు అతడింకను లేతప్రాయం గలవాడుగా ఉన్నప్పుడు పలికాడు. అతడు ఇరవై మూడు మఫ్పై ఏండ్ల మధ్య కాలంలో ఏలనారంభించాడు. గనుక సౌలు ఏలుబడి అంతమవ్వడానికి పది పదిహేను సంవత్సరాలకు ముందు ఆ ప్రతిపాదన జరిగి ఉండవచ్చు. ఈ మాటలు యిక్కడను, అపొ. 13:22లో మాత్రమే కన్పిస్తాయి. సమూయేలు పలికిన ఈ మాటలు సౌలు యొక్క శీలానికి ఎంతో విభిన్నంగా ఉన్నట్లు పాఠకునికి గోచరిస్తాయి. దావీదు పరిపూర్ణుడు కాకపోయినా, దేవుని వెదకే స్వభావాన్ని అతడింకను కలిగి ఉన్నాడు. ఈలాటి "హృదయమే" మనకు ఆసక్తిని కలిగిస్తుంది. ప్రశస్తమైన విలువగల ముత్యాలకు అది నిలయమయ్యింది.

## భక్తి హృదయం యొక్క హుందాతనం

**దావీదు బాధింపబడిన వారిపట్ల అక్కరగలవాడైయున్నాడు** (23:5). సౌలు యొక్క అసూయ దావీదును పారిపోయేటట్లు చేసింది. "పారిపోతున్న కాలంలో" దావీదు సైన్యాన్ని సమకూర్చుకున్నాడు. దానితో స్వతంత్రంగా న్యాయాన్ని అమలుపరచేవాడుగా తయారయ్యాడు. ఫిలిష్తీయులు బెదిరిస్తున్న ఇశ్రాయేలీ సరిహద్దు పట్టణాన్ని గూర్చి 1 సమూయేలు 23లో అతడు విన్నాడు. సౌలు దావీదును ఎంతగానో అనుసరిస్తున్నప్పటికి, దావీదు యొక్క ఆసక్తి ఆ ప్రజలకు సహాయపడేలా అతనిని పురికొల్పింది.

ఇది ఒక గంభీరమైన కార్యం. దావీదు సామాన్య మనుష్యులవంటివాడు అయ్యున్నట్టయితే, పగ తీర్చుకోవాలనే వాంఛ కలిగి ఉండేవాడు. దండయాత్రకు ఆనందంగా నడిచియుండే వాడు. అది రాజుగా సౌలు యొక్క అసమర్థతను వెల్లడి చేసేదే. అయితే బాధింపబడిన తన సహోదరులపట్ల అతనికిగల అక్కర వారికి సహాయ పడేలా చేసింది. భక్తిగల అతని హృదయం సంపూర్ణంగా తనయందు అక్కర ఏ మాత్రమును కనుపరచక యితరులకు సేవ చేయడానికి ఆలోచిస్తుంది (ఫిలిప్పీ. 2:3, 4; 1 కొరింథీ. 10:24; 12:25-27లతో పోల్చి చూడు). బాధతో ఉన్న వాళ్ళపట్ల కనుపరచే అక్కర దేవుని హృదయంలోనే పుట్టింది (కీర్తన. 86:5, 13, 15, 16; యాకోబు 5:11).

దావీదు శత్రువుల యెడల కనికరం గలవాడు (24:5, 10, 19). సౌలు యొక్క ప్రాణం అతని చేతిలో ఉంది అతడు చేయవలసినదంతా ఒక మాట చెప్పడమే; దానితో సౌలు హతుడయ్యేవాడే. అయితే దావీదు దాన్ని నిరాకరించాడు. ఎందుకంటె అతడొక గొప్ప శత్రువుకు కనికరం చూపడానికి తీర్మానించుకున్నాడు!

దేవుని హృదయంలో కనికరం కంటె మిన్నయైన లక్షణం ఏమైయుంటుంది? (తీతు 3:3-7; ఎఫెసీ. 2:4, 5లతో పోల్చి చూడు.) మనం కనికరాన్ని కలిగి మన హృదయాల్లో దానికి స్థానమివ్వాలి. ప్రాచీనపు ఆంగ్ల ప్రభువు ఒకడు కోపానికి తనను అప్పగించుకున్నట్టు కథ ఒకటి ఉంది. దాన్ని స్వస్థపరచు కొనడానికి అతడు ఉపయోగించిన సాధనం క్రీస్తును గూర్చి చదవడం. గాయాలకు అవమానాలకు మన ప్రభువు చూపిన ఓర్పు - ఆలోచించడానికి ఆ ఆంగ్ల ప్రభువుకు ఎంతో యివ్వబడింది. తను కోపగించుకోబోయే ప్రతిసారి ముందు, ఆ ఆంగ్ల ప్రభువు క్రీస్తుపై ధ్యానం నిలిపేవాడట. కొంత కాలంలోనే అతని హృదయం కనికరంగల క్రీస్తు ప్రభువు యొక్క హృదయంవలె మారింది!

**తనకు అపకారం చేసినవారిపట్ల దావీదు న్యాయంగా ప్రవర్తించాడు** (25:23నుండి). అతని సున్నితమైన హృదయాన్ని బట్టి అబీగయీలు అతన్ని ఒప్పించగలిగింది. అతడు న్యాయ బుద్ధిగలవాడు గనుక విపత్కరమైన దోషం చేయకుండ తప్పుకున్నాడు (25:32-35తో పోల్చి చూడు).

న్యాయ బుద్ధి మన గొప్ప దేవుని స్వభావాన్ని తెలుపుతుంది. శిక్షించడానికి ఆయన ఎన్నడు తొందరపడడు. తన నిర్ణయంలో దేవుడు నిరంతరం వివేకంగా నడుచుకుంటాడు (ఆది. 6:3; 1 పేతురు 3:20). దేవుడు ఎవరికి సహాయం చేయామనుకుంటాడో వారు ఆయన న్యాయ బుద్ధిని తరచుగా దుర్వినియోగం చేస్తారు (నెహెమ్యా 9:28-31). అనేకులలో ఈలాటి దైవ హృదయం లోపిస్తుంటుంది. ఇతరులకు న్యాయాన్ని, తీర్పును

కలిగించే విషయాలలో మనం చాలా అసహనంతో వ్యవహరిస్తాం. దేవునికి గల ఈ హృదయాన్ని మనలో పెంచుకోవలసియుంటుంది (గలతీ. 5:22; ఎఫెసీ. 4:1, 2).

**చెడు పట్ల దావీదు బలాన్ని, రౌద్రాన్ని ప్రదర్శించాడు** (17:32నుండి). దావీదు బలమైన హృదయం గలవాడైనందున గాతువాడైన గొల్యాతు నశించాడు. దావీదు గొల్యాతును ముఖా ముఖిగా ఎదుర్కొని దేవునియందలి తన బలాన్ని స్థాపించాడు (17:45, 50ఎ). దావీదు వంటి హృదయం గలవారు దుష్టత్వాన్ని ఏ మాత్రము సహింపలేరు (నహూము 1:6). దైవిక హృదయంగల విశ్వాసి తనకును పాపానికిని మధ్య గీత గీచి, దానిని అతడు ఎన్నడు దాటడు. ఎందుకంటె, చెడుతనం మీద దేవునికి గల రౌద్రాన్ని అతడు పంచుకుంటాడు (రోమా 6:1బి–2ఎ; ఎఫెసీ. 5:7–11; 1 థెస్స. 4:4).

**దావీదు క్షమాపణను ప్రదర్శించాడు** (26:21). సౌలును చంపడానికి రెండవ అవకాశం దావీదుకు యివ్వబడింది. మొదటి సంఘటన గతించి పలు సంవత్సరాలు అయినట్టుంది (24:2), కాని సౌలు తన వాగ్దానాన్ని నిలుపుకోలేదు. దావీదు యింకా చంపవలసిన లెక్కలోనే ఉండి పోయాడు, అందుకు సౌలు బాధ్యుడైయున్నాడు! సౌలు కోరిన క్షమాపణను దావీదు సరిగా లెక్కలోకి తీసికోలేదు. అది 26:21లో కన్పిస్తుంది. ఎందుకంటె, సౌలు దావీదును ఆహ్వానించాక కూడా అతడు తన దారిన తాను వెళ్లాడు.

క్షమాపణ ఎల్లవేళలా లభ్యమయ్యే స్థలంలా మన హృదయాన్ని పెంపొందించుకోవాలి (మత్తయి 18:35; 6:12; కొలస్సీ. 3:13). ప్రేమతో పొర్లి పారుతూ క్షమాపణ లభ్యమయ్యే దేవుని హృదయంలా మన హృదయాలు ఉండాలి (హోషేయ 6:1, 2; యోనా 4:2).

**అధికారానికి గౌరవాన్ని దావీదు ప్రదర్శించాడు** (29:9, 10). సౌలు మరణానికి పాత్రుడైనా, అతడు అధికారపు అంతస్థును గౌరవించాడు. అది దేవుని వద్దనుండి కలిగిందని అతడు గుర్తించాడు. తన ప్రవర్తన మొత్తంలో సౌలు ఇశ్రాయేలు రాజు అని దావీదు అంగీకరించాడు. దేవుని చట్టాలను మార్చడానికి దావీదు ఎన్నడును ప్రయత్నించ లేదు. అతని బహిరంగ జీవితం దేవుని చిత్తాన్ని నెరవేర్చింది.

దైవభక్తిగల హృదయాలు ఎల్లప్పుడు దేవుని ధర్మాలను అనుసరిస్తాయి. దైవికమైన హృదయాలు దేవుని చట్టాలకు అనుగుణ్యంగా ఉంటాయి; వాటిలో మార్పులు చేయచూడవు, లేదా వాటిని తిరస్కరింపను చూడవు (ఎజ్రా 7:10).

“నరుని హృదయము ఎల్లప్పుడు మండుతున్న కొలిమివంటిది. దేవుని ప్రేమ భావాలతో దాన్ని పోషించినట్టయితే, అటు దేవుని కొరకును మానవుని కొరకును ప్రేమా జ్వాలలు కనిపిస్తాయి. కాని తనను ప్రేమించుకునే తలంపుతో దాన్ని పోషించినట్టయితే, అది నీచమైన పొగతోను, కంపుతోను, అంధకారంతోను నిండి యుంటుంది” అని ఒక వ్యక్తి అన్నాడు.

## దైవిక హృదయం యొక్క ఫలితాలు

పైన పేర్కొన్న గుణగణాలచే ఒక వ్యక్తి యొక్క హృదయం తీర్చి దిద్దబడినప్పుడు, ఈ క్రింది ఫలితాలు అతని జీవితాన్ని ఆశీర్వదిస్తాయి:

**దేవుని శక్తియందు అతడు నమ్మికయు, ధైర్యమును కలిగియుంటాడు.** సౌలు తనకు బలం ఉందని చాలా గర్వపడ్డాడు. తత్ ఫలితంగా విఫలుడయ్యాడు. ప్రతి విషయంలోను దావీదు దేవుని నమ్ముకొని, అతడు సఫలుడయ్యాడు (17:5-47; కీర్తన. 115:3; 135:6).

ఇంగ్లాండు దేశపు రాజైన ఎడ్వార్డ్ (1239-1307) పవిత్ర స్థలాలను సందర్శించాలని చాలా కోరుకున్నాడు. తన దేశంలోని యుద్ధం అతనికి అంతరాయం కలిగించింది. తన మరణానంతరం తన హృదయాన్ని అక్కడికి కొనిపొమ్మని తన కుమారునికి అతడు గట్టిగా ఉత్తరువు జారీచేశాడు. అందు నిమిత్తంగా 32,000 పౌన్లను ప్రక్కన ఎత్తిపెట్టి, దాన్ని అక్కడ హాజరుపరచేలా ఎడ్వర్డ్ I, 140 మంది శూరులను నియమించాడు. అదేవిధంగా, తమ నిత్య నివాసాన్నింకా చేరక పోయినా, దైవభక్తిగల క్రైస్తవ హృదయాలు పరలోకంలోనే ఉన్నారు.

**క్షమాపణ దావీదుకు అనువుగా లభ్యమయ్యేలా ఉంది.** సమూయేలు సౌలును ఎదుర్కొన్నప్పుడు, రాజు వణకలేదు. సౌలు యొక్క ఒప్పుకోలు యథార్థమైనదిగా లేదు. దావీదును నాతాను ఎదుర్కొన్నప్పుడు అది ఎంత వ్యత్యాసంగా ఉందో! కీర్తన 51లో ప్రదర్శింపబడినట్టు, దుఃఖం అక్కడ స్పష్టమైనట్లు మరి ఎక్కడను లేదు.

"దేవుని సొంత హృదయాన్ని" పంచుకునేవారికి పాపం యొక్క విపత్కరమైన విఫలం ఏలాటిదో తెలుసు. సమృద్ధిగా లభ్యమయ్యే దేవుని క్షమాపణయందు అది ఆనందిస్తుంది (కీర్తన. 38:3, 18; 1 యోహాను 1:7, 9; హెబ్రీ. 8:12).

**దేవుని పట్ల ఉన్న భక్తి మరియు సమర్పణను దావీదు మాదిరిగా విడిచి వెళ్లాడు.** అతడు శతాబ్దాల క్రిందట చనిపోయినా, దైవికమైన అతని హృదయానికిగాను ఇంకా స్మరింపబడుతున్నాడు. హృదయాన్ని బట్టి దావీదు యింకను తెలియబడుతున్నాడు (అపో. 13:22). హేబెలువలె దైవభక్తితో కూడిన హృదయముగలవారు ఎప్పటికిని మాట్లాడువారై ఉంటారు (హెబ్రీ. 11:4బి).

## ముగింపు

దావీదుచే ఉదాహరింపబడిన దైవికమైన హృదయపు లక్షణాలు మహా దేవుని యందును కన్పిస్తాయి: బాధింపబడిన వారందరిపట్ల ఆయన అక్కరగలవాడై యున్నాడు; ఆయన కనికరము మనుష్యులందరియెడల విస్తరించింది; ఆయన దుష్టత్వాన్ని సహించలేడు, ఆయన ఉగ్రత దానిపై ఉంటుంది; ఆయన న్యాయ బుద్ధిగలవాడు; దీర్ఘశాంతుడు; సంసిద్ధమైన క్షమాపణను ఆయన విస్తరింపజేస్తాడు, అది పాపాన్ని తుడిచివేస్తుంది. ఆయనకు సర్వాధికారముంది, అంత్య దినమున ఆయన తీర్పు తీర్చబోతాడు.

ఒకని సరిగా నిలిపేది ఏదో ఆలోచించి తనకు తెలుపుమని యూదులలో మహా గొప్ప బోధకుడు తన పండితులను అడిగాడట. *మంచి నేత్రము కంటె శ్రేష్ఠమైనదేదియు* లేదని వారిలో ఒకడు తెలిపాడట. *మంచి సహవాసి* అని మరొకడు అన్నాడట.

మూడవవాడు, మంచి పొరుగువాడు అనియు, నాల్గవవాడు జ్ఞానము అనియు తెలిపారట. కడపటివాడు వచ్చి, మంచి హృదయానికి మించినదేదియు లేదు అని అన్నాడట. "నిజమే," "మిగిలినవారు చెప్పినదంతా నీవు రెండు మాటల్లో అర్థం చేసికొన్నావ్. మంచి హృదయం గలవాడు తృప్తుడైయుంటాడు. మంచి సహవాసి, మంచి పొరుగువాడు తాను చేయవలసిన దాన్ని సులభంగా చేస్తాడు" అని వారి బోధకుడు వివరించాడు. దైవికమైన హృదయాన్ని పెంపొందించుకో – అనేది యెష్షయి కుమారుడైన దావీదు జీవితం బోధిస్తుంది!